# భస్మాసుర హస్తం

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

వ్యవసాయాన్ని ఆగం జేసేందుకు కాంగ్రెస్ కుట్ర

రైతులు బాగుపడడాన్ని ఓర్చుకోలేక పోతున్న హస్తం పార్టీ

అందుకే రేవంత్ 'మూడు గంటల కరెంట్' పాట

10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు

ధరణి ఎత్తేస్తే మళ్లీ భూ పంచాయితీలు మొదలు

కాంగ్రెస్‌పై రైతాంగం కన్నెర్ర..

ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక

రైతు నేస్తం కేసీఆర్‌కే మా మద్దతు అని ప్రకటన

గరీబులకు 2వేలు పింఛనిచ్చి ఆదుకునోళ్లకా?

పేదలకు 200 బిచ్చంగా వేసినోళ్లకా?

నీ ఓటు ఎవరికి?

తెలంగాణమా తేల్చుకో



### రైతులు బాగుపడుడు కాంగ్రెస్‌కు ఇష్టం లేదు..

మూడు గంటల కరెంటిస్తే సాపెలుపు బీడు తడువదు. అసలు రైతులు బాగుపడుడు కాంగ్రెస్ పార్టీకి ఇష్టముండదు. ఎనుకటి నుంచి ఇదే తంతు వాళ్లిచ్చే కరెంటుకు తెల్లం దాక, పొద్దుందాక బోరులకాడికి పోవాలే. పురుగు, బూసి కుట్టి చావాలే. రైతులు ఇప్పుడు సుఖంగా బతుకుతున్నారు. వాళ్ల కండ్లు రైతుల మీద పడ్డాయి. రేవంత్‌రెడ్డి 10 హెచ్‌పీ మోటరంటడు. ఆ మోటరు నీళ్లు గుంచి పోస్తే భూమిల నీళ్లుంటాయా.? ఎవుసం తెల్వని మాటలవి. వాళ్ల మూడు గంటల కరెంటొద్దు, 10 హెచ్‌పీ మోటరొద్దు. ఉన్నది ఉన్నట్టు ఉంచుకుంటాం కేసీఆర్‌ను గెలిపించుకుంటాం.

– శ్రీధర్ రెడ్డి, రైతు నేరడిగుంట, అందోల్ మండలం



### 10 హెచ్‌పీ మోటర్లు అంటే కష్టమే...

వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు ఇస్తాం. 10 హెచ్‌పీ మోటర్లను పెట్టాలని కాంగ్రెస్ అంటే రైతులకు కష్టమే. రైతుల వద్ద 10 హెచ్‌పీ మోటర్లు ఉండవు. పేదలు వాటిని కొనలేని పరిస్థితి ఉంటుంది, కాబట్టి కాంగ్రెస్‌ను అసలు అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత రైతులపై ఉన్నది. కర్ణాటకలో కూడా ఐదు గంటల పాటు కూడా సరిగా కరెంటు ఇవ్వడం లేదు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ మనకు వద్దు. తెలంగాణ రైతులకు సీఎం కేసీఆరే శ్రీరామరక్ష.

– గజ్జాడ నర్సింహారెడ్డి, రైతు, మాచిరెడ్డిపల్లి, కోహీర్ మండలం

### పట్వారీ పాలనను చూసినం...

నా జీవితంలా పట్వారీ పాలన చూసిన. ఉన్న భూమికి పాసుపుస్తకం కావాలంటే ఎండ్ల తరబడి పట్వారీ ఇంటి చుట్టూ, రెవెన్యూ సార్ల ఆఫీసు చుట్టూ చక్కర్లు కొడుతుంటిమి. ఇప్పుడు ఆ కాలం పోయింది. సీఎం కేసీఆర్ సార్ ధరణి తీసుకొచ్చి మంచిపని చేసిండు. భూమి కొన్నా, అమ్మినా ధరణి వల్ల వెంటనే కొత్త పాసుపుస్తకం వస్తుంది. వేరేవరి పేరు మీద రావాలంటే కచ్చితంగా మా వేలి ముద్రలు పెడితేనే వేరేవారి పేరు మీద మార్పిడి అయితది. ఇంత మంచి పద్ధతిని వదులుకొని పాత రోజులు తెస్తామంటే కాంగ్రెసోళ్లకు పోయోకాలం వచ్చేనట్లే. జనాన్ని ఇబ్బందులు పెట్టే కాంగ్రెసోళ్లు మాకొద్దు. కేసీఆరే మా సీఎం సారు.



– అమ్మగారి రవీందర్‌రెడ్డి, రైతు, గుమ్మడిదల




### ధరణి పద్ధతే ఉండాలి

పాత పద్ధతి తెస్తామని కాంగ్రెసోళ్లు చెబుతుంన్రు. కానీ రైతులకు ధరణి పద్ధతే మంచిగ ఉంటది. కావాలని ధరణి పద్ధతిపై కాంగ్రెస్ బద్నాం చేస్తున్నది. పాత పద్ధతి వస్తే ఆఫీసర్లు లంచాలు గుంజుతరు. గప్పుడు రెవెన్యూ వ్యవస్థలో గ్రామాల్లో భూమి జగడాలు, పంచాయితీలు, శాన లొల్లిలు అయితుండే. నెత్తులు పగులగొట్టుకొని, కచేరీ, కోర్టుల చుట్టూ భూపంచాయితీలు ఎక్కువ అయితుండే. మన సీఎం కేసీఆర్ సార్ వచ్చినంక భూ ప్రక్షాళన చేసి, ధరణి ఆన్‌లైన్ సేవలు తెచ్చి ఎంతో సులువు చేసిండు. గిప్పుడు ఏ పంచాయితీల్లేవు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా, వారి ఆటలు సాగవు. ఆ పార్టీకి ఓటు వేసేది లేదు. మళ్లీ సీఎం కేసీఆర్ సార్ అయితేనే రైతులకు మంచిగుంటది.

– రఫియొద్దీన్, రైతు, వాసర్ గ్రామం, సిర్గాపూర్ మండలం

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!




### వ్యవసాయానికి మూడు గంటల కరెంటు,

బోర్లల్లో 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న కాంగ్రెసోళ్లపై అన్నదాతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఘటనలు యాది మరువలేదని, పాముకాట్లు, కరెంటు షాక్‌లతో చనిపోయిన రైతుల ముఖాలు ఇంకా గుర్తున్నాయని చెబుతున్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో, సీఎం కేసీఆర్ నేతృత్వంలో వ్యవసాయానికి నాణ్యమైన 24గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడంతోనే మా ముఖాల్లో వెలుగులు వచ్చాయని, సంతోషంగా జీవిస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు. మీరొద్దు.. మీ కరెంటు వద్దురా బాబోయ్ అంటుంటే.. మళ్లీ వచ్చి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని బట్టేబాజ్ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న మోటర్లు పీకేసి.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెసోళ్లు ఇస్తున్న ఉచిత సలహాపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. అధికారంలో లేనప్పుడే రైతులపై అక్కసు వెళ్లగక్కుతున్న ఈ కాంగ్రెసోళ్లకు పగ్గాలు ఇచ్చేది లేదని కర్షకులు తేల్చి చెబుతున్నారు. మమ్మల్ని కాపాడింది.. మా మేలు కోరిందీ కేసీఆరే.. ఆయనకే మా మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

– సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నవంబర్ 25



### చీకట్లో పొలాలకాడికి పోవుడే లేదు..

సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తున్నరు. అవసరమైనప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. గతంలో ఎప్పుడూ కరెంటు వస్తదో, ఎప్పుడు పోతదో తెల్వకపోయేది. పొలం కాన్నే ఉండాల్సి వచ్చేది. కరెంటు ఉన్నా లో వోల్టేజీ సమస్య ఉండేది. మోటర్లు నడిచేవే కావు. రాత్రిళ్లు అంత అక్కడే గడప వలసి వచ్చేది. సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు రక్షణ దొరికింది. మధ్యలో గీ కాంగ్రెసోళ్లు వచ్చి 3 గంటలు చాలు, 24 గంటలు ఎందుకు అంటున్నారు. ఎవుసం గురించి వాళ్లకు తెల్వదు, రైతుల కష్టలు వాళ్లకు పట్టవు. కాంగ్రెసోళ్లను తరిమి కొట్టి తగిన గుణపాఠం చెప్తాం.

– విట్టల్, నేరడిగుంట, అందోల్ మండలం

### కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం..



మాయమాటలతో వస్తున్న కాంగ్రెసోళ్లకు తగిన బుద్ధి చెబుతాం. కాంగ్రెస్ పాలనలో రైతులను గోసపెట్టారు. రైతులను ఆగం చేయాలని చూస్తే సహించేది లేదు. తెలంగాణ ప్రభుత్వంలోనే రైతులు బాగుపడ్డారు. 24 గంటల కరెంట్‌తో ఇబ్బంది తప్పి పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోసం ఎదురు చూసే వాళ్లం. అర్ధరాత్రి పొలాలకు నీరు పెట్టే వాళ్లం. ఇప్పుడు ఆ చీకటి బాధలు పోయి సంతోషంగా ఉన్నాం. రైతులకు 3గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లు అంటున్న కాంగ్రెసోళ్లకు ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలి. రైతుల మంచి కోరుతున్న బీఆర్‌ఎస్‌కు అండగా ఉంటా, అందరితో ఓటు వేయిస్తా.

– మునుగాల శివ శంకర్ రైతు, మక్త అల్లూర్ గ్రామం, కంది మండలం

### రైతులను పట్టించుకోరు..

కాంగ్రెస్ ఎల్లప్పుడూ రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నది. రైతుల అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోరు. కరెంట్ కూడా మూడు గంటల పాటు ఇస్తాం. 10 హెచ్‌పీ మోటర్లను పెట్టుకుంటే సరిపోతుందని చెప్పడం కాంగ్రెస్ నాయకుల తెలివి తక్కువ మాటలు. రైతులందరూ ఇది అర్థం చేసుకోవాలి. ఇలాంటి పార్టీలకు ఓటు వేస్తే రైతులు ఆగమవుతారు. రైతుల మంచి కోసం ఎవరుంటే బాగుంటుందో గుర్తించాలి. మూడు గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లు అనే పార్టీలను దూరం పెట్టాలి.

– రాజు, వెంకటాపూర్, కోహీర్ మండలం





### రైతులతో కాంగ్రెస్ పరాష్కమాడుతున్నది..

రైతులకు ఏదో చేస్తమంటూ కాంగ్రెస్ పుక్యం హామీలు ఇచ్చి రైతులతో పరాష్కంజేస్తున్నది. ఎప్పుడు రైతుల కోసం ఆలోచించనిది. ఎలక్షన్ల ముందలే ఏవేవో చెబుతుంటరు. మూడు గంటలు కరెంట్, 10హెచ్‌పీ మోటరుతో నీళ్లు పారబెట్టడమంటే ఆశామశి ఉందా. అంత పెద్ద మోటరు తేవాలంటే రైతులతోని అయితదా? నోటికి వచ్చినట్లు ఏదేదో ప్రచారంలో భాషన్ ఇస్తే సరిపోతదా. బాయి, బోరు కాడి వచ్చి ఎవుసం చేస్తే తెలుస్తది. గీ కాంగ్రెసోళ్లు ఎన్ని, ఏది చెప్పినా మా రైతులు నమ్మరు. 24 గంటల ఫుల్ కరెంటు ఇచ్చే కేసీఆర్ సారే మాగ్గావాలే. మేము ఆయనకే ఓటు వేస్తం. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తం.

– జక్కుల సాయిలు, రైతు, కడ్పల్, సిర్గాపూర్ మండలం

### కరెంట్ తీగలకు బట్టలు ఆరేసుకునే దుస్థితి నాడు..



కాంగ్రెస్ పాలనలో కరెంట్‌లేక ఆ తీగలపై బట్టలు ఆరేసుకునే దుస్థితి దాపురించింది. కరెంట్ ఎప్పుడు వస్తదో తెలియక గంటల తరబడి ఎదురు చూసేటోళ్లం. కరెంట్ లేక సాగుకు నీళ్లలేక మాకష్టం కన్నీళ్ల అయినయ్. అప్పుడు రాష్ట్రంలో ఉన్న పాలకులు మాకష్టాన్ని చూడలే. అలాంటి కాంగ్రెసోళ్లు ఇప్పుడు నీతికథలు చెబుతుర్రు. కరెంట్ మూడు గంటలే ఇస్తం, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోంర్రి, ఇవన్నీ జరిగే పనేనా. అసలు కాంగ్రెస్ రేవంత్‌రెడ్డికి ఎవుసం తెలుసా. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే పాతరోజుల కష్టాలే. మాకు కేసీఆరే రైతులకు అండ. రైతుల పాలిట దేవుడు. ఆయనకే మామద్దతు..


– నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు, గుమ్మడిదల

### ధరణితోనే భూములకు రక్షణ



ధరణితోనే రైతుల భూములకు రక్షణ. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనుకోవడం వారి అవివేకం. ధరణి పోర్టల్‌తో రైతులకు న్యాయం జరుగుతుంది. గతంలో దళారులకు ముడుపులు చెల్లిస్తేనే పనులు జరిగేవి. ధరణి వచ్చిన తర్వాతే జవాబుదారీగా పనులు జరుగుతున్నాయి. పట్వారీ వ్యవస్థలో భూములు తారుమారై రైతులు ఎంతో మంది నష్టపోయారు. ధరణి తీసేస్తే రైతులు కష్టాలు చూడాల్సిందే. రైతును రాజుగా చేసిన బీఆర్‌ఎస్‌కు అండగా ఉంటాం.

– వడ్ల రమేశ్, రైతు, మక్త అల్లూర్, కంది మండలం



### ధరణితో రైతుబంధు....

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి ఉండడంతోనే రైతులకు పెట్టుబడి సాయం లభిస్తున్నది. రైతుబంధుతోపాటు రిజిస్ట్రేషన్లు కూడా పదిహేను నిమిషాల్లోనే అవుతున్నాయి. కానీ, కాంగ్రెస్ ధరణిని తొలగించి పట్వారీ వ్యవస్థను తెస్తామని చెప్తున్నది. అలా చేస్తే మళ్లీ భూములు పట్టాదారుల నుంచి వారికి నచ్చిన వారి పేరు మీద రాసే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ వస్తే పట్వారీలు, కౌలు రైతులతో కొట్లాటలు మొదలవుతాయి. కాబట్టి ధరణి ఉండాలి. తెలంగాణకు సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలి.

– మనోహర్, రైతు, కవేలి, కోహీర్ మండలం